# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 12 | నవంబర్, 2022 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-5 | కీర్తి కిరీటాలు |
| 6 | సంపాదకీయం |
| 6 | ముఖాముఖీ |
| 7-8 | ఆలంబన క్షేత్రం |
| 9 | తెలంగాణ |
| 10-12 | ఆంధ్ర ప్రదేశ్ |
| 13 | ఛత్తీస్ గఢ్ |
| 13 | ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 14 | మహారాష్ట్ర |
| 15 | కలం స్నేహితులు |
| 16-17 | వివాహ వేదిక |
| 18 | ప్రతిభాస్థలి |
| 19 | సౌందర్యమస్తు |
| 20 | ఆరోగ్యమస్తు |
| 21 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 22 | భువన కరణం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక విశేషాలు |


## ఆధునిక శిష్టకరణ సమాజముపై మన బాధ్యతలు

బాధ్యతలే అంటాను నేను.

బంధువులకు నమస్కారములు.

శిష్టకారణాలుగా పుట్టడం ఒక వరమంటాను నేను. అలాగే జీవించడం మరీ గొప్ప విషయము. సమాజము అభివృద్ధి చెందుతున్నకొద్దీ సామాజిక అవసరాల దృష్ట్యా సంఘాలు అవసరము ఏర్పడినది.

కనుక సమాజము సంఘాలను ఏర్పాటు చేసుకొన వలసిన అవసరము ఎంతైనా ఉన్నది. ఆ ప్రక్రియలోని భాగంగానే ఎన్నెన్నో శిష్టకరణ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగాకాదు, దేశ వ్యాప్తంగా ఆవిర్భవించాయి.

ఈ శిష్టకరణ జన్మను సాధ్యమైనంతవరకు సద్వినియోగము చేసుకుందాము. ఈ సమాజములో అందరి ఎడల ముఖ్యంగా అల్ప సంఖ్యాకులైన శిష్టకరణ వర్గం పట్ల సమదృష్టిని కల్గి, సానుభూతితో, సాటి మనిషికి సహాయ పడడానికి మించిన ధర్మము మరియొకటి లేదు. పెద్దలు చెప్పిన మాట భగవాన్ మానుష రూపేణ అట్లాగే మానవ సేవయే మాధవ సేవ.

సాధారణ విషయమే కాని, నిర్లక్ష్యము చేయరాని అంశము ఒకటున్నది. సమాజములో ఆర్థికంగా వెనుకబడిన శిష్టకరణ వర్గంలో అసంతృప్తిని, ఆత్మన్యూనతను, బలహీనతను కాంచుచున్నాము. ఈ కారణాల వలన ఒక్కొక్కసారి వారికి మన జాతి జన్మ పట్ల విరక్తి గూడా కల్గుతుంది. ఈ దుర్దశ తప్పించుటకై అన్ని సంఘాలు కొట్లాటలు, ఇగోలు, పదవీకాంక్షలు వీడి ముందుకు రావాలి, ఇబ్బందులలో ఉన్నవారికి ఆ ప్రాంత సంఘాలు ద్వారా మాత్రమే సహకరించాలి. (స్థానిక సంఘాలు అని ఎందుకు అన్నాను అంటే, ఎటువంటి ఆర్థికపరమైన విషయాలలో తప్పుడు లెక్కలు, సహాయం పుచ్చుకునేవారు నిజమైన పేద వారుగా సంఘ సభ్యుల ఆమోదంతో గుర్తించ బడతారు గనుక) నిశితంగా పరిశీలిస్తే, ఆర్థిక రేఖకు దిగువన ఉన్న శిష్టకరణ వర్గాల ఇబ్బందులకు, దైన్యముకు కారణము వారి పూర్వ పరిస్థితులు, భవిష్యత్ నిర్మాణమునకు సంఘాలుచే, మిత్రులచే, ఆత్మీయులచే సహాయ సహకారములు అందకపోవడమే గాని శిష్టకరణాలు గా పుట్టడం కాదు.

సమాజము ప్రగాఢంగా విశ్వసించు సత్యమొకటున్నది. ఇది మీరు గమనించండి. చరిత్రలో ప్రసిద్ధికెక్కిన, గౌరవము పొందిన గొప్పవారికి, మహానుభావులకు జరుపబడిన సత్కార్యములకు వారి ధర్మ కార్యములు, ఔదార్యములే ఆ మహర్దశకు కారణములు. అంతే గాని వారి ఐహిక ఐశ్వర్యములు. సంపదలు, అధికార దర్పములు కారణములు కావు.

సంఘాలు గాని సమాజ పెద్దలు గాని సమాజానికి చేసేది ఉపచారము మాత్రమే, ఉపకారము కాదు. సేవా ధర్మము ఆచరించే వారందరూ మానవసేవను కనీస ధర్మంగా భావించి, మానవీయ కోణంలో తనతోటి సమాజానికి చేయూత నందించి, సాధారణ (కామ, అహంకార, గర్వ, స్వార్థ) లక్షణాలకు అతీతంగా మనిషి (సాధారణగా మానవుడు) గా కాకుండా మనీషీ (గొప్ప వ్యక్తి) గా ఈ జన్మ నుండి నిష్క్రమించడము కంటే మించిన గొప్ప యోగమేమున్నది/ వరమేమున్నది. స్వలాభాపేక్షతో ధర్మ కార్యములు చేయకూడదు, ఏదైనా మనః పూర్వకంగా ఉండాలి. శాస్త్ర వాక్యము ప్రకారము మోక్షేచ్ఛ గూడా ఉండరాదు. మానవ సేవా కర్మలన్నిటిని దివ్యత్వంగా భావించ వలసి ఉంటుంది.

సమాజ సేవ, దాన గుణము గలవారు ఈ జన జీవితంలో గొప్ప ముద్రవేసి చిరకాలము గుర్తుండి పోతారు. సేవలు పొందిన వారి హృదయాలలో దైవ స్వరూపులుగా మిగిలిపోతారు.

సదా మీ సేవలో ఎల్లప్పుడు అందుబాటులో ఉండే.

మీ ఆత్మీయుడు.

*- హరిబాబు బలివాడ*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## అఖిల భారత శిష్టకరణాల అంతర్జాల (ఆన్లైన్) సమావేశం

9-10-2022 నాడు సాయంత్రం మన ఆలిండియా శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు శిష్టకరణం గారి అధ్యక్షతన సంఘ నాయకుల కీలక సమావేశం అంతర్జాల మాధ్యమం ద్వారా విజయవంతం గా నిర్వహించబడినది.

శ్రీ D. V. రమణ మూర్తి, శ్రీ బర్లి విజయకుమార్ నిర్వహణ లో, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, హర్యానా, అస్సాం, పంజాబ్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్ హిమాచల్ ప్రదేశ్ శిష్టకరణంసంఘం (AISKA) ప్రతినిధులు పాల్గొన్నారు.

మొదటిగా సాంప్రదాయ స్వాగతం తో పాటు అధ్యక్షులు శ్రీ కృష్ణారావు శిష్టకరణం. జాతినుద్దేశించి తేదీ. 10-07-2022 విశాఖలో జరిగిన జాతీయ అధ్యక్షులు ఎన్నిక ఏకపక్షంగా తొమ్మిది రాష్ట్రముల సంఘ నాయకులు, సమాజ రాజకీయ ప్రముఖులు తో పాటు సుమారు 3000 మంది కుల అభిమాన బంధువుల మధ్య నన్ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నందుకు యావత్ జగత్ శిష్టకరణం సమాజానికి శిరస్సు వంచి వందనాలు తెలియచేస్తూ. నా పై కులం ఉంచిన గురుతర బాధ్యత ను, బేధాభిప్రాయాలు లేకుండా నిస్వార్థంగా, అందరి సహకారం తో నా సాయశక్తుల శ్రమించి అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని తెలియచేశారు. తదుపరి వారి సుదీర్ఘ ప్రసంగం తో మొదలైన సమావేశం. శిష్టకరణ సమాజ అభివృద్ధి పై ముఖ్యంగా వెనుకబడుతున్న విద్య, ఆర్థిక, నిరుద్యోగ మరియు మహిళ ఉపాధి అభివృద్ధి తో పాటు OBC సాధనకై భవిష్యత్తు ప్రణాళిక, ఇతర రాష్ట్రాలలో మన వెనుకబాటు తనం, ఆర్థికంగా వెనుకబడిన, విద్యావేత్తలు వృద్ధుల సంక్షేమ దిశగా ప్రభుత్వ గుర్తింపుతో ట్రస్ట్ లు, స్వచ్ఛంద సంస్థలు, ఆశ్రయాలు మనకు గుర్తింపు ఉన్న రాష్ట్రాలలో శిష్ట కరణ సామాజిక భవనాల నిర్మాణం లుకొరకు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ ఆర్థిక నిపుణులతో చర్చించుటతో పాటు, ఆయ రాష్ట్ర ప్రభుత్వ సహాయ, సహకారాలు తీసుకుంటూ. కుల అభివృద్ధి పై దృష్టి సారించే విధం గా తనదైన శైలి లో సుదీర్ఘంగా ప్రసంగించారు. ఇట్టి కార్యాచరణ పై ఒక ప్రణాళిక రూపొందించి, మరిన్ని అంశాల పై తదుపరి సమావేశం లో చర్చించ గలమని, తెలియపరుస్తూ. సుమారు 3 గం పైబడి ఇట్టి స్థితి గతుల పై చర్చించ దమైనది.

2) తదుపరి నూతనం గా ఎన్నుకోబడిన జాతీయ కార్యవర్గ సభ్యులు పరిచయ కార్యక్రమం వారి సలహాలు సూచనలు.

3) క్రమశిక్షణ, ఆర్థిక స్థితి గతుల పై చర్చించి సరియైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొనుటకు ఒకరిని ఒకరు సహకరించు కోగలమని. ఆశాభావం వ్యక్త పరిచారు.


ముఖ్యంగా జాతీయ, ఆయా రాష్ట్ర సంఘ లేక నాయకుల అనుమతి లేనిదే ఎటువంటి శిష్టకరణం సమాజ, అనైతిక కార్యక్రమాలతో ఆర్థిక లావాదేవీలకు ఒడిగట్టడం. సంఘం వ్యతిరేకం గా భావించ బడుతుందని, తీర్మానించడం అయినది. ఇట్టి అంతర్జాల సమావేశం లో 32 మంది దేశనలుమూలల నుండి నాయకులు తోపాటు.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు, శ్రీ గుమ్మ ఉమాశంకర్, శ్రీ సదాశివుని వేంకటేశ్వర రావు, శ్రీ గౌరీశ్వర రావు శ్రీ కృష్ణారావు, (రాజమండ్రి) శ్రీ దండుమహంతి లక్ష్మణ రావు, శ్రీమతి పావని అమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధన్యవాదములుతో.

*- సదాశివుని లక్ష్మణ్ రావు*

గమనిక: (ఇది రికార్డ్ చేయబడిన అంతర్జాల సమావేశం నుండి సేకరణ)



# కీర్తి కిరీటాలు

## నేషనల్ ఎడ్యుకేషనల్ కాంగ్రెస్ లో డాక్టర్ కృష్ణ సంబోధం

2-10-2022న రాజారత్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, రామచంద్రాపురం, డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించిన జాతీయ విద్యా మహాసభల్లో డాక్టర్ వి. వి. లక్ష్మీనారాయణ (జె. డి. లక్ష్మీ నారాయణ) సమక్షంలో తన ప్రజెంటేషన్ ఇచ్చినందుకు విశాఖపట్నానికి చెందిన శిష్టకరణం విద్యావేత్త డాక్టర్ ఎన్. ఎస్. ఆర్. కృష్ణను అభినందిద్దాం.




## ఎపిటెట్ లో శ్రీమతి చాందిని ప్రతిభ

ఇటీవల విడుదలైన ఎపిటిఇటి ఫలితాలలో, జియ్యమ్మవలస మండలం, పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన శ్రీ పాల్తేరు సంతోష్ కుమార్ సతీమణి శ్రీమతి పాల్తేరు చాందిని పేపర్ -1 (ఎస్ జిటి) లో 150 మార్కులకు గాను 132 మార్కులు సాధించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివినప్పటికీ ఆమెకు ఇంత మంచి మార్కులు రావడం చాలా గర్వించదగ్గ విషయం. భవిష్యత్తులో కూడా ఆమె ఇలాగే తన విద్యలో ప్రకాశించాలని కోరుకుందాం

## శ్రీ ఉమామహేశ్వరరావు కు బాల సాహిత్య పురస్కారం

2017 నుండి ఏటా ఇద్దరు బాలసాహితీవేత్తలకు పురస్కారాలను ప్రదానం చేస్తున్న నారంశెట్టి బాలసాహిత్య పీఠం, ఈ ఏడాది నవంబరు 14 వ తేదీ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఇద్దరు బాలసాహితీ వేత్తలను పురస్కారం కోసం ఎంపిక చేసింది. వారిలో ఒకరు గత 45 సంవత్సరాలుగా బాలసాహిత్యంలో కృషి చేస్తున్న శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు గారు. విజేతలకు నవంబరులో జరుపబోయే కార్యక్రమంలో ఒక్కొక్కరికి అయిదు వేలు రూపాయల నగదు పారితోషికంతో బాటు జ్ఞాపిక, శాలువాలతో ప్రముఖుల చేతుల మీదుగా సత్కరిస్తామని ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ నారంశెట్టి ఉమామహేశ్వరరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నారంశెట్టితో బాటు మరో సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత బెలగాం భీమేశ్వరరావు, ప్రముఖ చిత్రకారుడు తుంబలి శివాజీ, బాల సాహితీవేత్తలు బి. వి. పట్నాయక్, రాగోలు శంకరరావు, గుడ్ల అమ్మాజీ పాల్గొన్నారు.



## శ్రీ గణేష్ పర్యవేక్షణకు స్వచ్ఛభారత్ పురస్కారం

శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్ లో శానిటరీ పర్యవేక్షకులు గా సేవలందిస్తున్న శ్రీ బెహరా గణేష్ కుమార్ చక్కని సేవలతో, శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్ కు స్వచ్ఛభారత్ మిషన్ లో జాతీయస్థాయి పురస్కారం న్యూఢిల్లీలో కమిషనర్ శ్రీ చల్లా ఓబులేసు కి ప్రదానం చేయబడినది. ఇందులో భాగమైన శ్రీ బెహరా గణేష్ కుమార్ కి అభినందనలు.



## యూట్యూబ్ ఈవెంట్ లో అతిథి వక్తగా శ్రీ సంతోష్ రాజు

24 సెప్టెంబర్ 2022న న్యూఢిల్లీలో నిర్వహించిన "యూట్యూబ్ ఎడ్యుకాన్ ఇండియా 2022" (ఎడ్యుకేషన్ యూట్యూబర్లలో నాలెడ్జ్, ఐడియాలు, చిట్కాలు మరియు ఉపాయాలను పంచుకునే ఒక వేదిక) కు శ్రీ సంతోష్ రాజు డబ్బిరును అతిథి వక్తగా ఆహ్వానించారు.




## డాక్టర్ సురేష్ బాబుకి జీవన సాఫల్య పురస్కారం 2022

న్యూహోప్ ఫౌండేషన్ వారిచే, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి, పలు వైద్య సేవా కార్యక్రమాల్లో ధైర్యంగా రోగులను పరీక్షించి, వైద్యం అందించిన డాక్టర్ కుప్పిలి సురేష్ బాబుకి జీవన సాఫల్య పురస్కారం లభించింది.



ఈ గౌరవ పురస్కారం తేదీ 07.10.2022 శుక్రవారం, నగరంలో శ్రీ నగర్ లో గల విశాఖ పౌర గ్రంథాలయంలో, సంస్థ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్, గ్రంథాలయం మాజీ చైర్మన్ తోట నాగేశ్వరరావు చేతుల మీదగా ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు కి హృదయపూర్వక అభినందనలు

# కీర్తి కిరీటాలు

## చి. సహనకు జిల్లా ఎస్. పి చే పురస్కారం

శ్రీకాకుళం పట్టణానికి చెందిన చి. అనంతపట్నాయకుని సహన NEET2022 ప్రవేశపరీక్షలో 541 మార్కులుతో రాష్ట్రస్థాయిలో 1994 ర్యాంకు సాధించి మెడిసిన్ లో సీటు సాధించినందుకు అభినందనలు తెలియజేద్దాం.

ఈమె శ్రీకాకుళంజిల్లాలో పోలీసుశాఖలో పనిచేస్తున్న శ్రీ అనంతపట్నాయకుని శ్రీనివాసరావు గారి అమ్మాయి. ఈమె విశాఖపట్నం శ్రీచైతన్య కళాశాలలో చదివారు.



శ్రీకాకుళంజిల్లా యస్ పి శ్రీమతి జి ఆర్ రాధిక చేతులమీదుగా పురస్కారం అందుకున్నందుకు అభినందనలు.

## శ్రీ యు జే యమ్ రావు ముఖ్యఅతిథిగా ఇండస్ ఇంన్డ్ బ్రాంచి ప్రారంభోత్సవం

ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ యు జే యమ్ రావు ముఖ్య అతిథిగా హాజరయి విశాఖపట్నంలో ఇండస్ ఇండ్ బ్యాంకు వారి పదవ బ్రాంచి ని లాసన్స్ బే కాలనీ లో లాంఛనంగా ప్రారంభించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం. ఇండస్ ఇండ్ బ్యాంకు బ్రాంచికి శుభాకాంక్షలు.




## భక్తుల కు ఉచిత సేవలందించినందుకు శ్రీ ఉమాశంకర్ రావు కు ప్రశంసాపత్రం

26-9-2022 నుండి 5-10-2022 వరకు విజయవాడలో దుర్గమ్మసన్నిధిలో జరిగిన దసరా ఉత్సవాలలో హాజరయిన భక్తులకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేయడం, ఉచిత మందులపంపిణీ మరియు ఉచిత ప్రసాద వితరణచేయడం లాంటి కార్యక్రమాలలో 24x7 ఎంతో నిబద్ధతతో సేవాభావంతో పనిచేసినందుకు మన శిష్టకరణప్రముఖ నాయకులు, కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం అధ్యక్షులుశ్రీ గుమ్మా ఉమాశంకర్ రావు పట్నాయక్ గారికి మరియు వారి సంస్థ మెసర్స్ మౌనిక ఫార్మికల్స్ వారికి ప్రశంసాపత్రాన్ని అందజేసారు లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెడికా వారు.




## శ్రీ వెంకటరాజారావు కవితకు బహుమతి

ఆమదాలవలసకు చెందిన మన శిష్టకరణ కవులు శ్రీ కుప్పిలి వెంకటరాజారావు "సామాజిక మాధ్యమం సర్వమై" అనే కవిత జాతీయస్థాయిలో ఉత్తమ కవితగా నిర్ణయించి బహుమతి అందజేశారు నిర్వాహకులు అనంతపురానికి చెందిన తెలుగువెలుగు సాహితీసంస్థవారు.



## మెడికల్ ఆఫీసరుగా డా. హారిక

విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీ మరువల్లి త్రినాధరావు అమ్మాయి డా. మరువల్లి హారిక పట్నాయక్ ఇసుకతోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మెడికల్ ఆఫీసరుగా విధుల్లో చేరిన సందర్భంగా అభినందనలు తెలియజేద్దాం. ఈమె అక్కయ్యగారు డా. మరువల్లి కవితాపట్నాయక్ సీతమ్మధారలో డా. కవితాస్ డెంటల్ క్లినిక్ (అపాయింట్ మెంటు కొరకు 8886941311) ను విజయవంతంగా నడుపుతున్నారు.




## శ్రీ ఉమామహేశ్వరరావు కు పార్వతీపురం వాకర్స్ సన్మానం

పార్వతీపుర మన్యంజిల్లా పార్వతీపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరా కళ్యాణమండపంలో జరిగిన పార్వతీపురం వాకర్స్ ఇంటర్నేషనల్ వారి కేబినెట్ సమావేశంలో అతిథులు ఆహూతుల మధ్య మన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు, మరియు శ్రీకాకుళం ఆదిత్యవాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు అయిన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారిని మెమెంటో ని అందజేసి దుశ్శాలువతో, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## శ్రీ చంద్రశేఖర్ కు నవ సాహితి పురస్కారం

చెన్నైలోని ప్రముఖ సాహితీసంస్థ నవసాహితి ఇంటర్నేషనల్ వారు ప్రధానము చేసిన కీ. శే డా. అద్దేపల్లి రామ మోహనరావుగారి స్మారక పురస్కారానికి మన శిష్టకరణ ప్రముఖకవి, సాహితీకారులు, విజయనగరం వాస్తవ్యులు శ్రీ మానాపురం రాజా చంద్రశేఖర్ గారిని ఎంపికచేయడం మనకెంతో గర్వకారణం.



# కీర్తి కిరీటాలు

## చి. నందిని కు కంప్యూటర్ సైన్స్ లో డాక్టరేట్



ఆంధ్ర విశ్వవిద్యాలయము లో కంప్యూటర్ సైన్స్ లో డాక్టరేట్ సాధించిన శ్రీ గోపాలరావు & శ్రీమతి తిరుమల దంపతుల కుమార్తె శేఖరమహంతి నందిని (శారద) కు శుభాభినందనలు.

## డాక్టర్ మూర్తిని అభినందించిన పర్యాటక శాఖ మంత్రి



ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ యు జే యమ్ రావు ముఖ్య అతిథిగా హాజరయి విశాఖపట్నంలో ఇండస్ ఇండ్ బ్యాంకు వారి పదవ బ్రాంచి ని లాసన్స్ బే కాలనీ లో లాంఛనంగా ప్రారంభించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం. ఇండస్ ఇండ్ బ్యాంకు బ్రాంచికి శుభాకాంక్షలు.

## విరామ శాస్త్రవేత్త “శరత్కవి“ కి పలు ప్రశంస పత్రాలు




శ్రీ డబ్బీరు వెంకట రమణమూర్తి (శరత్కవి) , పంచపది సమూహం ద్వారా శ్రీ పాండురంగ విఠల్ గురువుగారి ప్రోత్సాహంతో కలం ఝుళిపించి మూడు (పంచపది, సప్తవర్ణసింగిడి, బాల పంచపది) సమూహాల్లో 400 పైగా పంచపది కవితలు వ్రాసిన శుభసందర్భం, పంచపది సమూహ ప్రథమ వార్షికోత్సవం, అంతర్జాతీయ సాంకేతిక సమావేశంలో ఉన్నా మన అందరితో ఈ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రోత్సహించే సమూహ కవిమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నవభారత నిర్మాణ సంఘం వారిచే జాతీయ స్థాయి కవితా పోటీ ల్లో కూడా ప్రశంస పత్రం పొందారు. పెద్దపల్లి లోని శ్రీ గౌతమేశ్వర సాహిత్య కళా సేవాసంస్థ వారి ఉత్తమ కవిత ప్రశంసా పత్రం కూడా అందుకున్నారు.

## సిఎస్ ఇలో టాపర్ గా నిలిచిన చి సౌమ్యకు బహుమానం

2020 సంవత్సరానికి గాను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సిఎస్ఇ) టాపర్‌గా నిలిచిన విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కాలేజ్ (వ్యూ) నుండి బహుమానం గా చివరి సంవత్సరం బిటెక్ కళాశాల ఫీజులో సగం పొందిన చి. సౌమ్య (యాక్సెంచర్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, హైద్రాబాద్ లో అనలిస్ట్) కు లేఖ అభినందనలు. 15-10-2022న విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ఆమెను సన్మానించి చెక్కును అందజేసింది. ఈమె శ్రీ పి. కె. ఎ. భాస్కర్ గారి గర్వించదగిన కుమార్తె.




## ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సెలెన్స్ అవార్డులు

5-10-2022 నాడు మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా శ్రీ ఏ పి జె అబ్దుల్ కలాం గారి 88 వ జయంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో హెల్త్ కేర్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సెలెన్స్ అవార్డు లను బహుకరించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలుగా విజయవాడ నుండి ఎన్నికైనటువంటి మన శిష్టకరణ సంఘ నాయకులు అయిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ మరియు శ్రీ గుమ్మ ఉమా శంకర్ పట్నాయక్ ల కు గౌరవనీయులు రిటైర్డు ఐఏఎస్ ఆఫీసర్ శ్రీ జయప్రకాష్ నారాయణ గారి చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత్ టీవీ డైరెక్టర్ డాక్టర్ జి వల్లేశ్వర్, ప్రముఖ ఆస్ట్రాలజిస్ట్ శ్రీ దైవజ్ఞ శర్మ, గారు ప్రముఖ ఆర్టిస్ట్ శ్రీ గుండు సుదర్శన్ గార్లు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీధర్ కు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి గుర్తింపు



పలమనేరు గంగవరం నందు గల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పదవ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా వారి సొంత కళామందిరంలో సభ ఏర్పాటు చేశారు. ఆ పురస్కారాన్ని అందుకున్న ఏ ఎస్ ఫౌండేషన్ అధినేత అవిలాల శ్రీధర్, ఆయన చేస్తున్న సేవకు గాను మరియు జానపద కళాకారులకు ఇస్తున్న ప్రోత్సాహంగాను ఆయనకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం చాలా సంతోషకరమని మేము తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి తో కలసి పనిచేస్తామని, వారి ఆశయానుసారంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. తెలుగు సాహిత్యానికి మరియు సాంప్రదాయ కలలకు, సంస్కృతిని పెంచేందుకు కృషి చేస్తున్నా తులసీనాదం నాయుడు మరియు పుష్పమ్మ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు చే శ్రీ రాజా రావు రోల్ ప్లే కు అవార్డు

21-10-2022 నాడు విజయవాడలో SCERT వారు రాష్ట్ర స్థాయి లో నిర్వహించిన రోల్ ప్లే మరియు ఫోక్ డాన్సు పోటీల్లో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం సత్యవరం హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన




"పోషకాహారం - ప్రగతి హారం" అనే రోల్ ప్లే బహుమతి సాధించింది. ఈ నాటిక రచన, దర్శకత్వ బాధ్యతలు ఈ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసి, రిటైరయిన మన శిష్టకరణప్రముఖ కవి శ్రీ కె. వి. రాజారావు గారు చేపట్టారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, విజయవాడ లో పిల్లలచే ప్రదర్శింపజేశారు. ఈ రోల్ ప్లే కు రాష్ట్ర స్థాయి తృతీయ బహుమతి లభించింది. షీల్డ్, ప్రశంసా పత్రం, నగదును SCERTనోడల్ అధికారిణి శ్రీమతి హేమారాణి గారి చేతులు మీదుగా అందుకున్నారు.

# సంపాదకీయం

## కార్తీకమాసం వనభోజన ప్రాధాన్యత

శిష్టకరణ బంధువుల కు లేఖ బృందం కార్తీక మాస శుభాకాంక్షలు.



కార్తీకముతో సమానమైన మాసము లేదు. గంగతో సమానమగు తీర్థము లేదు అని చెప్పబడినది. తెల్లవారుజామునే నిద్రలేవడం, ప్రవహిస్తూ ఉన్నటువంటి నీళ్లలో స్నానాన్ని చేయడం, బోళాశంకరునికి నిత్యమూ రుద్రాభిషేకం చేయడం, నుదుట విభూతినీ మెడలో రుద్రాక్షల్నీ- లేదా- తులసి పూసల్ని ధరించడం రోజుకి ఒక పూట మాత్రమే భుజించడం, ఉసిరిక చెట్టు నీడలో వనభోజనాలు చేయడం. ఒకటేమిటి? ఇలా ఎన్నెన్నో సంప్రదాయాలని మూటగట్టుకుని తెచ్చింది పవిత్రమైన ఈ కార్తీకమాసం. ఈ కార్తీక మాసంలో చేసే వ్రతములలో ముఖ్యమైనవి కార్తీకస్నానం, ఉపవాసము, కార్తీకదీపము.

కార్తీకమాసం పిక్నిక్ ల సీజన్, కార్తీక సమారాధన లు, వనభజనములు ప్రారంభమవుతున్నాయి. మన శిష్టకరణాల సంఘాలవాళ్ళందరూ స్థానికంగా జరుపుకుంటున్నారు. వారందరికీ అభినందనలు. వారివారి సంఘ సభ్యులకుటుంబాలతో ఆనందోత్సవాలతో పరిచయ కార్యక్రమాలు తో పాటు జాబ్ మేళా, బిజినెస్ ప్రమోషన్స్ లాంటివి ఈ మధ్య అవసరాల దృష్ట్యా మనవారికి ఉపయోగపడతాయి. ఒక సంఘం వారు మిగితా సంఘం వారిని ఆహ్వానించి ఆధిత్యం ఇస్తే, అలాగే వేరే సంఘం వారు చేస్తే సహాయ సహకారాలు తో ఐక్యత బలపడి ఆ ఊరు లో ఒక శక్తి గా ఎదగవచ్చు. ఆ సద్భావన, స్నేహం పెంపొందించుకొనేందుకు ఈ కార్తీకమాసం, ఈ వనభోజనాలు ఒక వరం లాంటిదని చెప్పవచ్చు. నిర్వాహకులు అందరికి శుభాకాంక్షలు ఎందుకంటే ఇది ఒక బృహత్కార్యక్రమం. ఎంతో సమయము వెచ్చించి, ధనవ్యయ ప్రయాసాల తో మనందరి ని ఒక ఉసిరి చెట్టు దగ్గరికి తీసుకురావాలని వారి తాపత్రయాన్ని అభినందించి మన సహాయ సహకారాలు అందించి, అందరు బాగుండాలి అందులో నేను ఉండాలి అని ముమ్మందుకు ముందుకు అభివృద్ధి లో సాగిపోదాము.

అలాగే వారి స్థానికంగా జరిగిన ఆత్మీయ సమ్మేళనాలు, వనభోజన విశేషాలు విశ్వవ్యాప్తము గ ఉన్న మన బంధువులకు తెలియపరచడానికి లేఖ కు పంపవలసిందిగ కోరుచున్నాము.

"సర్వ శిష్టకరణ సుఖినోభవంతు"

# ముఖాముఖీ

## అవసరం ప్రొఫెషనల్ గా చేసింది

***"అవసరం ఆవిష్కరణకు తల్లి" అని మనకు తెలుసు. ఈ విషయాన్ని గుర్తుచేస్తూ, అవసరానికి తగ్గట్టుగా తనను తాను ప్రొఫెషనల్‌గా మార్చుకున్న మా శిష్టకరణం లేడీ ఇప్పుడు మాతో ఉన్నారు. హైదరాబాద్‌లోని ఆక్యుప్రెషర్ థెరపిస్ట్ మరియు యోగా ట్రైనర్ అయిన డాక్టర్ బండలుప్పి కాంతి యొక్క ఆసక్తికరమైన వ్యక్తిత్వాన్ని మనం పరిశీలిద్దాం.***



| | |
|---|---|
| తల్లిదండ్రులు: | దివంగత శ్రీ ఇప్పిలి సురేష్ చంద్ర పట్నాయక్ మరియు దివంగత శ్రీమతి జయప్రద |
| భర్త: | బండలుప్పి రవికుమార్ |
| పిల్లలు: | ఒక కూతురు |
| స్వస్థలం: | గరివిడి, విజయనగరం జిల్లా. |

***మేడమ్, మీ రెండు దశాబ్దాల నైపుణ్యం గురించి మేము విన్నాము. మీ గురించి చెప్పండి.***

నేను కామర్స్ గ్రాడ్యుయేట్. కానీ తర్వాత ఆక్యుప్రెషర్ మరియు యోగాలో వృత్తిపరమైన అర్హతలు సంపాదించాను. నేను ఆక్యుప్రెషర్‌లో కొంత పరిశోధన చేసాను మరియు దానికి అనుగుణంగా బెంగళూరులో "అడ్వాన్స్‌డ్ ఆక్యుప్రెషర్" చేసాను. నాకు దిల్ సుఖ్ నగర్ లో "సాయి దత్త" అనే క్లినిక్ ఉంది. నేను పల్స్ నిర్ధారణతో అన్ని సాధారణ, జన్యు, మధుమేహం, ఊబకాయం, థైరాయిడ్, కీళ్ల నొప్పులు, ఆటిజం, శారీరక మరియు మెదడు రుగ్మతలకు ఆక్యుప్రెషర్ చికిత్సను అందిస్తాను. ఆరోగ్యవంతమైన జీవనం కోసం యోగా తరగతులు నిర్వహిస్తున్నాను. నేను రోజూ సాయిబాబా గుడిలో ఉచిత వైద్య శిబిరం చేస్తుంటాను.

***మీరు ఈ వృత్తిలోకి ఎలా వచ్చారు?***

జీవితం అనేది ఒక రంగంలో ప్రావీణ్యం సంపాదించడం, కొన్నిసార్లు మన జీవితంలో సంభవించే ఊహించలేని పరిస్థితుల ద్వారా. నా జీవితమే దీనికి ఉదాహరణ. నా కుమార్తెకు సెరిబ్రల్ పాల్సీ అనే న్యూరో సమస్య ఉంది. ఫిజియోథెరపీ ద్వారా ఆమె సమస్య కొంత వరకు నయమవుతుందని వైద్యులు మాకు సలహా ఇచ్చారు మరియు పూర్తి సాధారణ స్థితికి రావడం చాలా కష్టమని కూడా పేర్కొన్నారు. మా శ్రేయోభిలాషి సలహా మేరకు మేము ఆక్యుప్రెషర్ చికిత్సను ప్రారంభించాము. కేవలం రెండు నెలల్లోనే మా పాప ఐక్యు, స్పీకింగ్ స్కిల్స్ చాలా మారిపోయాయి, నేను ఈ థెరపీని నమ్మడం మొదలుపెట్టాను. అందుకే, నా బిడ్డ భవిష్యత్తు కోసం అదే సంస్థలో చేరి, ఈ కోర్సును "యజ్ఞం"గా నేర్చుకుని, మా పాపకు నేనే థెరపీ చేయడం ప్రారంభించాను. అప్పటి నుండి, మా పాపలో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు ఆమె సాధారణ అమ్మాయిగా తిరిగి జన్మించింది.

***మీ వృత్తిలో ఏదైనా విజయ గాథ ఉందా?***

ఐదేళ్ల పాప అన్ను ప్రమాదవశాత్తు కోమాలోకి వెళ్లింది. ఆమె 25 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందింది, కానీ ఫలించలేదు. కోమాలో ఉన్న ఆమెను వైద్యులు కోమా నుంచి కోలుకోలేరని చెప్పి ఇంటికి పంపించారు. వైద్యులు ఆహారం తీసుకోవడానికి ఆమె ముక్కులో ఫుడ్ పైపు పెట్టి ట్రెసెప్స్ తయారు చేశారు. ఆమె తల్లిదండ్రులు నన్ను సంప్రదించారు, నేను ఆక్యుప్రెషర్ చికిత్స ప్రారంభించాను. 10 రోజుల్లో ఆమె స్పృహలోకి వచ్చింది. నెల రోజుల్లోనే ఫుడ్‌పైప్, ట్రెసెప్స్ తొలగించారు. ఇప్పుడు, ఆమె ప్రసంగ నైపుణ్యాలు మరియు I.Q. బాగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు ఆమె సాధారణ స్థితికి చేరుకుంది మరియు పాఠశాలకు కూడా వెళుతోంది. అయినప్పటికీ, ఆమె కంటి చూపు మరియు నడక నైపుణ్యాలను తిరిగి పొందవలసి ఉన్నందున చికిత్స కొనసాగుతోంది. ఇతర కార్యకలాపాలకు భిన్నంగా, నా విజయం ఇతరులకు ఆనందాన్ని కలిగిస్తుంది మరియు వారి ఆనందమే నా ఆనందం.

***లేఖపై మీ వ్యాఖ్యలు దయచేసి.***

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన శిష్టకరణం కమ్యూనిటీని కనెక్ట్ చేయడానికి ఇటువంటి ఉపయోగకరమైన కమ్యూనికేషన్ సాధనాన్ని తయారు చేయడంలో బాధలు పడుతున్న LEKHA బృందానికి నా అభినందనలు.

***బిజీ జీవితాల మధ్య ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని డాక్టర్ కాంతి సలహా ఇస్తున్నారు. ఆమె ప్రకారం, జీవితాన్ని సంపూర్ణంగా జీవించడానికి ఆరోగ్యం చాలా ముఖ్యం. ఒత్తిడి నిర్వహణపై దృష్టి పెట్టండి, యోగా చేయండి, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు మందుల స్థానంలో జీలకర్ర, మిరియాలు, మెంతులు, గసగసాలు, అజ్వైన్ వంటి వంటగది ఆధారిత వస్తువులతో పాటు సమతుల్య మరియు పోషకాహారాన్ని అర్థం చేసుకోండి. ఆక్యుప్రెషర్ మరియు యోగా ద్వారా నయం అవుతుందని, మేము ఎప్పుడూ ఆశించని అన్ని ఆరోగ్య సమస్యలకు ఆమె వద్ద పరిష్కారాలు ఉన్నాయని అని తెలుసుకున్నాము. మా పాఠకులు ఆమెను మొబైల్ 8106406439 లో సంప్రదించవచ్చు. లేఖ ఆమె ముమ్ముందు ఎన్నో విజయాలు సాధించాలని***

*- మంత్రి నర్సింహారావు సంకలనం*

# ఆలంబన క్షేత్రం

## హెల్పింగ్ హ్యాండ్స్ 15వ ఈవెంట్

తే. 02. 10. 2022 గాంధీ జయంతి సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ 15వ ఈవెంట్ ద్వారా కలెక్ట్ చేసిన అమౌంట్ అనగా రూ. 45, 701/- ధర్మపురి, విజయనగరం లో ఫ్యాన్ కొనిస్ అనీమియా అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న చిన్నారి బింద్యాక్షిరి తల్లిదండ్రులు అయిన శ్రీ పొలుమహంతి రాజశేఖర్, జ్యోత్స్న దంపతులకు గ్రూప్ అడ్మిన్ శ్రీ పక్కి ఉమామహేశ్వర రావు కొందరు గ్రూప్ సభ్యుల సమక్షం లో అందచేశారు. లేఖ అభినందనలు.



## మంతిన పాఠశాలలో పుస్తకాలు, పెన్నుల పంపిణీ

సంతకవిటి మండలం మంతిన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శ్రీదేవీ విజ్ఞాన పరిషత్ చారిటబుల్ ట్రస్టు వారు పుస్తకాలు, పెన్నులను బహూకరించారు.

విశాఖపట్నం కేంద్రంగా జాతీయ స్థాయిలో పెక్కు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీదేవి ట్రస్ట్ అధ్యక్షురాలు కుప్పిలి కీర్తి నేడు ఈ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పెన్నులను అందజేసారు.

తన స్వగ్రామం మంతిన అనీ, అపర ధన్వంతరిగా మిక్కిలి ఖ్యాతి గాంచిన తన తండ్రి స్వర్గీయ కుప్పిలి త్రినాథరావు స్మృత్యర్థం ఈ సేవాకార్యక్రమాలు నేడు నిర్వహించామని శ్రీమతి కీర్తి తెలిపారు. గత 19 సంవత్సరాలుగా ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టుటటం హర్షించదగ్గ విషయమని గ్రామస్తులు కొనియాడారు.

ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలు అందజేస్తామని శ్రీమతి కీర్తి హామీ ఇచ్చారు,

ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుల సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## దసరా రోజు ఎండాడ బ్రాంచ్ వితరణ

దసరా పర్వదినం నాడు శిష్టకరణ సేవ సంఘం ఎండాడ బ్రాంచ్ నూతన కార్యవర్గ కుటుంబ సభ్యులు, పీఎం పాలెం, క్రికెట్ స్టేడియం దగ్గర గల ఓల్డ్ ఏజ్ హోమ్ కి వెళ్లి వృద్ధులను ఆప్యాయంగా పలకరించి, వారికి దసరా శుభాకాంక్షలు తెలియపరిచి, వారికి పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీ బలగ జనార్దన్ రావు, శ్రీ కళ్లేపల్లి శంకర రావు, శ్రీ డొంకాడ అనిల్ కుమార్, శ్రీ గండ్రేటి శ్రీనివాసరావు మానాపురం బాబురావు శ్రీ శేఖర్ మంత్రి ఉదయ భాస్కర్, శ్రీమతి శివ్వం జ్యోతి, శ్రీమతి కల్లేపల్లి శోభారాణి, శ్రీమతి డొంకాడ వసంత, శ్రీమతి కే. ఆశ పూర్ణిమ పాల్గొన్నారు.



## “స్వా” చే ఆసరా పెన్షన్ కార్డు అందుచేత

శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేట్ హైదరాబాద్, సహాయ సహకారాలతో మన కులంలో శ్రీ డబ్బీరు నర్సింగరావు, హైదరాబాద్ కు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఆసరా పెన్షన్ కార్డు EC- MEMBER శ్రీ కొట్టకి రోషన్ ద్వారా లభించినందుకు ప్రెసిడెంట్ శ్రీమతి డబ్బీరు రమా కృష్ణారావు శిష్టికరణం తో అల్ ఇండియా శిష్టికరణం 'ప్రెసిడెంట్ గొ డబ్బీరు వెంకట కృష్ణారావు శిష్టికరణం ధన్యవాదములు తెలుపుతూ అట్టడుగు వర్గాలకు ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు దశాబ్ద కాలంలో నిర్వహించింది, ఇకముందు నిర్వహిస్తుంది అని భరోసా ఇచ్చారు.



## వైద్య సహాయానికి అభ్యర్థన

శ్రీ మునగవలస యోగేంద్ర రావు. ఇతనిది శ్రీకాకుళంజిల్లా హిరమండలం దగ్గర యల్ యన్ పేట మండలం బొత్తాడసింగి గ్రామం. ఇతని రెండు కిడ్నీలు కూడా పాడయ్యాయి. అలాగే మలేరియా, డెంగీ పాజిటివ్ కూడా వచ్చాయి. ప్లేటిలేట్ లు పూర్తిగా పడిపోయాయి. వీరు చాలా పేదవారు. కావున అందరూ తమకు తోచిన సహాయం చేస్తారని కోరుకుంటున్నాను. అలాగే ఈ విషయాన్ని తమకి తెలిసిన గ్రూప్ లలో సెండ్ చేస్తారని కోరుకుంటున్నాను. ఇతని ఫోన్ పే నెంబరు. 6261233498 లేదా 8106429268.



*-సదాశివుని లక్ష్మణరావు*

## హెల్పింగ్ హ్యాండ్స్ సేవా కార్యక్రమం 16

మన గ్రూప్ బంధువు శ్రీ సదాశివుని లక్ష్మణ రావు (ఫోన్ నెంబర్: 9247783307) ఇచ్చిన రిఫరెన్స్ తో విశాఖపట్నం, గోపాలపట్నం వాస్తవ్యులు, బీద కుటుంబానికి చెందిన శ్రీ ఉద్దండరావు వెంకట నిర్మల గారు (ఫోన్ నెంబర్: 8121006453) , ఈమె తల్లి, తండ్రి స్వర్గస్థులయ్యారు. ఈమె సిస్టర్ పేరు ఉద్దండరావు శైలజ గారు హేండికెపెడ్ (ఈమె రైల్వే ఫించన్ కోసం గత కొన్నాళ్ళు గా ప్రయత్నం చేస్తున్నారు) . ప్రస్తుతం వీరు ఇద్దరు అవివాహితులు. వీరి ఇద్దరు వారి బ్రదర్ ఉద్దండ రావు శ్రీధర్ గారి ఇంట్లో వుంటున్నారు. వీరిది అద్దె ఇల్లు నెలకు అద్దె కట్టుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ తరపున వారికి సహాయం చెయ్యాలని ఉద్దేశ్యంతో అడ్మిన్స్ వారితో మాట్లాడ్డం జరిగింది. వారికి ఏదయినా క్యాష్ రూపంలో కాకుండా వారితో చిరు వ్యాపారం పెట్టిద్దామని అడగగా వారికి కిరాణా షాప్ మీద ఇంట్రెస్ట్ ఉంది. గతంలో నిస్వార్థం గా ప్రతి రుపాయి తో సహా దాతల పేర్లు చదివి శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ ద్వారా కావున మనమందరం కలిసి సహాయాన్ని అందించగలిగితే వీరికి కూడా చేయూతనిచ్చే వాళ్ళం అవుతాం. వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా ఉపాధి చూపించేవాళ్ళం అవుతాం. కావున ప్రతి బంధువు స్పందించి సహాయం చేస్తారని కోరుతున్నాము. సహాయాన్ని అందించేవారు ఉమా మహేశ్వర రావు పక్కి ఫోన్ నెంబర్. 9392234863 ఫోన్ పే ఆర్ గూగుల్ పే కి చేయవలసిందిగా కోరుతున్నాము.

# ఆలంబన క్షేత్రం

## సిరిమానోత్సవం లో మనవాళ్ళు

విజయనగరం పట్టణంలో 11-10-2022 నాడు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ సిరిమానోత్సవం సందర్భంగా ప్రకాశం పార్క్ ఎదురుగా కీ. శే మార్కొండపట్నాయకుని సుధారాణి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మన శిష్టకరణం ప్రముఖ నాయకులు, సేవాతత్పరులు, మానవతావాది శ్రీ ఎం. పీ. గౌరీశ్వరరావు అధ్వర్యంలో అమ్మవారి సిరిమాను ఉత్సవాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు పులిహోర, వాటర్ పేకెట్లు అందజేయడం జరిగింది.

భక్తులు అందరికీ శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి శ్రీ ఉపేంద్ర కుమార్ మరియు సభ్యులు పాల్గొన్నారు. ఇంతచక్కని కార్యక్రమం నిర్వహించిన శ్రీ ఎం పీ గౌరీశ్వరరావుగ కి వారి బృందానికి అభినందనలు.



## శ్రీ అప్పలనర్సయ్య చే కుట్టుమెషిన్ వితరణ

శ్రీ అప్పల నరసయ్య గారు తానే స్వయంగా శిష్టకరణ వివాహ పరిచయ వేదిక విజయనగరం లో నిర్వహించడం 02. 10. 2022 జరిగినది, అందులో వచ్చిన దాతల ఆదాయంతో ఒక కుట్టు మెషీన్ ను కొని ఒక శిష్టకరణ పేద కుటుంబానికి బహుకరించి కులం పట్ల తన సేవ తత్పరతను ఇంకోసారి నిరూపించుకున్నారు. ఆయన ఇంకా మరెన్నో కులం కోసం సేవ కార్యక్రమాలు చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరుతున్నాను. ఆదాయం ఖర్చు వివరాలు పొందుపరచడం చాలా అరుదు, ఇప్పుడు ఈయన వివరాలను పొందుపరిచారు. సంతోషం విమర్శలు ఉండవు.



## ఉచితంగా స్కూల్ బ్యాగు కిట్ పంపిణీ

విజయనగరం జిల్లా దత్తి రాజేరు మండలం దత్తి గ్రామం లో రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 175 మంది పాఠశాల విద్యార్థులకు 175 స్కూల్ బ్యాగు కిట్ లను సంస్థ డైరెక్టర్ ఊహ మహంతి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఊహ మహంతి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణ తో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలి అన్నారు అంతే కాకుండా మా సేవా సంస్థ ఇచ్చిన స్కూల్ బ్యాగ్ కిట్ లను ఉపయోగించుకొని చక్కగా విద్యలో ఉత్తీర్ణత సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమం లో రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సేవా సంస్థ సెక్రెటరీ డా|| సురేష్ మహంతి, సంస్థ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
**Ge.kravi@gmail.com**
**లేదా 9652233372.**

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ



## 'స్వా'వారి బతుకమ్మ వేడుకలు



బతకమ్మ సంబరాల ఉత్సవం లో హైదరబాద్ శిష్ట కరణం సంక్షేమ సంఘం మహిళ లు. SWA కార్యవర్గ మహిళా సభ్యులితో శిష్ట కరణ సంక్షేమ సంఘం హైదరాబాద్ అధ్యక్షురాలు శ్రీమతి రమ కృష్ణా రావు శిష్ట కరణం మహిళా నాయకులు ఆర్. శ్వేత, మాధురి, సునీత, పారిజాత, పద్మ, పార్వతి, జయశ్రీ, భవాని, తనూజ శ్రీ, సవ్య, భుమిజ, సౌమ్య తోపాటు ఇతర మహిళలు పాల్గొన్నారు.

## దుర్గా పూజ కార్యక్రమంలో శ్రీమతి రశ్మీ


हिंदी डेली

దుర్గా మా కీ జై

బదిలీ అనేది ఒక క్లిష్టమైన పని. ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి మారే వారు వారు మార్పును ఎదుర్కోవాల్సి ఉంటుంది. స్థిరపడటం, కొత్త సమాజం మరియు పరిస్థితుల గురించి తెలుసుకోవడంతో పాటు, అన్వేషించడానికి సమయం, కొంత ప్రయత్నం పడుతుంది.

నేను ఎక్కడకు వెళ్లినా బెంగాలీ దుర్గా పూజ గురించి తెలుసుకుంటాను. ఈ విషయంలో హైదరాబాద్ నగరం నన్ను ఆశ్చర్యపరిచింది. ఈ నగరం నాకు కొత్త కాదు, అయితే ఈసారి అనేక దుర్గా మండపాలను చూడటానికి నేను ఆకర్షితురాలినయ్యాను. సమీపంలో ఒక మండపాన్ని ఎంచుకున్నాను.

సప్తమి నుండి నేను పండల్ హోపింగ్ ను ప్రారంభించి, పుష్పాంజలి నుండి హారతి నుండి భోగ్ వరకు అన్ని ఆచారాలకు హాజరయ్యాను. నేను కొంచెం షాపింగ్ కూడా చేశాను. మా శ్రీవారు (శశాంక్) కాకుండా ఎవరైనా నా ఉత్సాహాన్ని చూస్తున్నారో లేదో నాకు తెలియదు కానీ ఇది నాకు ఆశ్చర్యం కలిగించింది.

అక్టోబర్ 5, 22న ఉదయం నిద్రలేచి సమీపంలోని పండల్ కు వెళ్లి దశమి పూజ చేసి, ధూన నామస్మరణ చేసి, హారతి, పుష్పాంజలికి హాజరై దేవి బోరాన్ (ఆచారం) నిర్వహించాను. ఆ తరువాత నేను మరియు నా స్నేహితులు సింధూర్ ఖేలాలో బిజీగా ఉన్నప్పుడు, స్థానిక న్యూస్ హిందీ డైలీ (https://hindidaily. net/?p=1137) మమ్మల్ని కవర్ చేసింది. అలాగే https://youtu. be/05nBeYLCETk ఫెస్టివల్ ఎవి పాటలో కవర్ అయ్యాము.

హైదరాబాద్‌లో నా పండుగ సీజన్ ఇలా మొదలైంది.

*- బి. రశ్మీ శశాంక్.*

## 'బి. సి. యొద్ధ" కు అభినందనలు



ఆలిండియా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ డి వి కృష్ణారావు శిష్టకరణం మరియు బృందం, గౌరవ తెలంగాణా రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ ని కలిసి వారు 2-10-2022 నాడు డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురంలో జరుగుతున్న బిసి రిజర్వేషన్స్ పై జాతీయ సెమినార్ లో రాజరత్న మరియు ట్యూటర్స్ ప్రైడ్ వారి ఆధ్వర్యంలో "బి సి యోధ" అవార్డును అందుకోబోతున్న సందర్భంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## "స్వా" నూతన కార్యవర్గ పరిచయ సమావేశం

తెలంగాణ శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ (స్వా) కార్యవర్గ సమావేశం ఆదివారం నాడు (09.10.2022) మియాపూర్ హైదరాబాద్ లో జరిగింది. ఈ సమావేశం కు జాతీయ శిష్టి కరణం గౌరవ అధ్యక్షులు శ్రీ డీ. వీ కృష్ణ రావు శిష్ట కరణం ఆధ్వర్యంలో తెలంగాణ అధ్యక్షులు శ్రీమతి రమా శిష్ట కరణం సమక్షంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కృష్ణారావు శిష్ట కరణం. సంఘం లో నూతనం గా ఎన్నుకోబడిన సభ్యులందరికీ పరిచయ, గౌరవ సత్కారం తో అభినందించి, ఓబీసీ సాధించే వరకు అలుపెరగని పోరాటానికి సమాజం సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

తేదీ 13. 11. 2022 ఆదివారం కార్తీక వనభోజనం (Free entry) నిర్వహించాలని, SWA కార్య వర్గ నాయకులు క్రమశిక్షణ గల, నాయకులు గా ఎదగాలని, సభ్యులందరూ సమానమైన బాధ్యతలు గల నాయకులే అని, పదవులు కాదు ముఖ్యం. సమాజ (SWA) సేవే లక్ష్యం. దిశగా అడుగులు వేయడం మంచిదని అన్నారు.

సంఘం అధ్యక్షులు శ్రీమతి రమా కృష్ణా రావు శిష్ట కరణం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కార్తీక వనభోజనాలు ఉంటాయని అన్ని రాష్ట్రాల్లో ఉన్న బంధువులు తో పాటు మన రాష్ట్రం లో ఉన్న శిష్ట కరణం సమాజ బంధువు లందరూ అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో SWA కార్యవర్గ సభ్యులు తో పాటు 60 మంది కుల ప్రముఖులు పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని, ఇట్టి కార్యక్రమం కు ఆతిథ్యం అందించిన సదాశివుని వేంకటేశ్వర రావు గారి కి SWA కార్యవర్గం అందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనం గా సన్మానించారు. తదుపరి సంఘం భవిష్యత్ ప్రణాళిక లో భాగం గా, క్రమశిక్షణ సంఘం, ఆర్థిక సంఘం, ప్రణాళిక సంఘ లను ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యవర్గంలో ఆర్థిక సంఘం సభ్యులుగా. శ్రీమతి డబ్బీరు రమా కృష్ణా రావు శిష్ట కరణం, సర్వశ్రీ బి. విజయకుమార్, శేషగిరరావు. కె. వెంకటేశ్వర రావు ఎం శంకర్ పట్నాయక్, బలివాడ మల్లేశ్వరరావు, డి. నరేష్ పట్నాయక్- మంత్రి నర్సింహారావు, పి. ఆర్. ఎస్. ఎస్. ఎన్ మూర్తి గార్లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు గౌరవ అధ్యక్షులు డీవీ కృష్ణ రావు శిష్ట కరణం ప్రకటించడం అయినది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు అందరికి, వేదిక ను అలంకరించిన సర్వశ్రీ D. V రమణ మూర్తి, విజకుమర్, శేషగిరి రావు, ఉరిటి పార్వతీశం, హరిగోపాల్, శంకర్ గారు తో కలసి SWA కార్యవర్గం తరుపున అందరికి ధన్యవాదములు తెలియజేశారు.

## హైదరాబాదులో శిష్టకరణాల మెగా పిక్నిక్

13-11-2022 ఆదివారంనాడు హైదరాబాదులో శిష్టకరణాల మెగా పిక్నిక్. తప్పక హాజరవండి.

శిష్టకరణ సంక్షేమసంఘం హైదరాబాదు (SWA-HYD) అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు రమాకృష్ణారావు శిష్టకరణం గారు మరియు గౌరవఅధ్యక్షులు శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టకరణం గారు మరియు కార్యవర్గసభ్యులు ఆహ్వానిస్తున్నారు. కార్తీకమాస శిష్టకరణాల వనభోజన కార్యక్రమాన్ని జయప్రదంచేయండి.

- తేదీ: 13-11-2022 ఆదివారం.
- సమయం: ఉదయం 10గం నుండి.
- స్థలం: బి.హెచ్.ఇ.ఎల్ గార్డెన్స్ హైదరాబాదు.
- కరెక్టు సమయం, లొకేషన్ లింకు పిక్నిక్ కి ముందు పంపబడుతుంది.
- అల్పాహారం, భోజనాలు, సాయంత్రం టీ, స్నాక్స్ ఏర్పాటు చేయబడ్డాయి.

తెలుగురాష్ట్రాలలోనున్న శిష్టకరణాలు, వివిధ రాష్ట్రాల నాయకులందరికి ఇదే SWA-HYD వారి ఆహ్వానం.

కుటుంబ సమేతంగా హాజరుకాగలరు. (ప్రవేశం ఉచితం)



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## విజయనగరం సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**విజయనగరం పట్టణశిష్టకరణసంఘం నూతన కార్యవర్గానికి అభినందనలు**

30-10-2022 నాడు విజయనగరం పట్టణంలో, పాతబస్టాండు దగ్గర ఉన్న బృందావన అపార్ట్మెంట్ కమ్యూనిటీ హాల్లో, విజయనగరం శిష్టకరణ సంఘం పట్టణశాఖ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలు ఎన్నికల అధికారి అయిన శ్రీ మురహరరావు విశ్వేశ్వరరావు గారి ఆధ్వర్యంలో జరిగాయి. కొత్తగా ఎన్నికైన ఈ కార్యవర్గం మూడు సంవత్సరాలు కాల పరిమితి కలిగి ఉంటుంది. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు చేత, ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్త కార్యవర్గం వివరాలు:

1) శ్రీ కంటి మహంతి సంజీవరావు - అధ్యక్షులు
2) శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ - ప్రధాన కార్యదర్శి
3) శ్రీ బలివాడ రమణ రావు - కోశాధికారి
4) శ్రీ ఏ. టీ. వరప్రసాద్ - వైస్ ప్రెసిడెంట్
5) శ్రీ కె. పరమేశ్వరరావు- వైస్ ప్రెసిడెంట్
6) శ్రీ ఆర్. రవికుమార్ - వైస్ ప్రెసిడెంట్
7) శ్రీ కె. వి. రమణమూర్తి- వైస్ ప్రెసిడెంట్
8) శ్రీ బగ్గాం ఎస్. శివకుమార్-, జాయింట్ సెక్రెటరీ
9) శ్రీ రేగులవలస వేణుగోపాలరావు- జాయింట్ సెక్రెటరీ



ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘం అధ్యక్షులు, శ్రీ ఆర్. ఆనందపట్నాయక్, ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎం. పీ గౌరీశ్వర రావు, శిష్టకరణ సంఘం పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు శ్రీ సిహెచ్. త్రినాధ ప్రసాద్, శ్రీ. పి. తిరుపతిరావు, శ్రీ ఏ. తిరుపతిరావు, శ్రీ బలివాడ ధనంజయ మరియు శ్రీ ఎన్. దూళికేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## జాతీయ బృందగానం పోటీల లో శ్రీ ప్రభాకర్

భారత వికాస్ పరిషత్ విశాఖపట్నం వారు మరియు విశాఖపట్నం భారత్ వికాస్ పరిషత్ నారీ శాఖల ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించిన జాతీయ బృందగాన పోటీలు, ఆంధ్ర విశ్వవిద్యాలయం లో పాల్గొన్న శిష్టకరణ కవి శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్.




## కంచరపాలెం కార్యవర్గ సమావేశం

విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం. కార్యవర్గ సమావేశం స్థానిక 104 ఏరియా లిల్లీపుట్స్ స్కూల్ లో తేది 16.10.2022న సాయంత్రం 4 గంటలకు సభ్యుల కలయిక తో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశం లో సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో నవంబర్ 20వ తేది కార్తీక సమారాధన (కార్తీక వనభోజనం పిక్నిక్) చేయుటకు తీర్మానం చేయడమైనది. అదే పిక్నిక్ లో వివాహ పరిచయయ వేదిక వధూవరుల పుస్తక ఆవిష్కరణ జరుగును. పూర్తి వివరాలు, స్థలం. తదుపరి మెస్సేజ్ లో పొందుపరుస్తాం అని బంధువులకు తెలియజేసారు.

ఈ సమావేశం లో అధ్యక్షులు శ్రీ బలివాడ అప్పలనరసయ్య గ ఫోన్ ద్వారా తమఅభిప్రాయం తెలియజేసారు.

ఈ కార్యక్రమం లో శ్రీమతి కొరడా పావని, సర్వ శ్రీ సదాశివుని బాబూ రావు, బలివాడ హరిబాబు, పి ఎన్ మూర్తి పట్నాయక్, పి శివాజీ పట్నాయక్ పి ఉదయ్ భాస్కర్, , వీటి బి పట్నాయక్, ఎస్ మోహన్ రావు, కే రామకృష్ణ, బి శ్రీరామ్ మూర్తి, శ్రీమతి ఒప్పంగి రమణి, శ్రీ ఒప్పంగి శ్రీధర్, ఎల్ జె మహంతి, శ్రీమతి దేవి మహంతి, శ్రీమతి శర్వాణి, నూతనంగా ఈరోజు సాంకేతిక విభాగానికి కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ నౌపడా భరత్ వికాస్ నియమించబడ్డారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ శ్రీరామ తాత, శ్రీ ఊరిటీ జయరాం దంపతులు హాజరయ్యారు.

ఫోన్ ద్వారా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బాసూరి శ్రీనివాసరావు తమ సంఘీభావం తెలియజేశారు.



## నర్సరావుపేట లో అవగాహన సదస్సు

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ పేరు దశ దిశలు వ్యాపిస్తుంది అనడంలో అతిశయోక్తి కాదు. మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. అలాగే బాల నేరస్థులను వదలకుండా హెల్ప్ లైన్ కి అప్పగించడం ఇలాంటి అవగాహన సదస్సులు నరసారావుపేట రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ గండ్రేటి తిరుపతిరావు ఆహ్వానం మేరకు పల్నాడు జిల్లా నరసరావుపేట వెళ్లి మహిళలు లైంగిక వేధింపులకు గురి చేసేవారిని వదలకూడదు. మనస్తాపం చెంది చాలా మంది మహిళలు ఎవరికి చెప్పుకోలేక ఆత్మ హత్య లు చేసుకోవడం జరుగుతుంది అలా కాకుండా వేదింపులు గురి అయిన మహిళలు ముందుకు వచ్చి వారి సమస్య పోలీస్ వారి, దృష్టికి మా దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా వారికి పూర్తి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది

అంతేకాకుండా నరసారావుపేట లో శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ హెల్ప్ లైన్ ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. అక్కడ వున్న మహిళలకూ ఏ కష్టం వచ్చినా హెల్ప్ లైన్ డెస్క్ లో మెసేజ్ పెడితేతక్షణమే స్పందన వుంటుంది అని చెప్పడం జరిగింది. నరసథావుపేట రైల్వే మహిళా కానిస్టేబుల్లు, ఆటో సంఘం నాయకులు మరియు మసిద్ ఖాజా, పలువురు రైల్వే సిబ్బంది తెలియని ఎన్నో విషయాలు అద్భుతంగా అవగాహన కల్పించడం వలన వారి హర్షం వ్యక్తం చేశారు. అంత దూరం వారి ఆహ్వానం మేరకు వెళ్ళడం వలన చాలా అభినందనలు తెలుపుతూ శ్రీమతి కీర్తి పట్నాయక్ గారిని ఘనంగా సన్మానించారు.



## విశాఖ జిల్లా సంఘం మొదటి కార్యవర్గ సమావేశం

9-10-2022 నాడు విశాఖపట్నం లోని శ్రీనివాసా మేన్షన్ హౌస్ లో జరిగిన విశాఖపట్నం జిల్లా శిష్టకరణసంఘం మొట్టమొదటి కార్యవర్గసమావేశం జనరల్ సెక్రటరీ శ్రీ బలివాడ హరిబాబు ప్రారంభోపన్యాసంతో మరియు అధ్యక్షులు శ్రీ ప్రభాకరదాసు అధ్యక్షతన జరిగినది. ఈ మొదటి కార్యవర్గ సమావేశంలో విశాఖజిల్లాలోని ప్రతి శిష్టకరణ సంఘంవారిని ఆహ్వానించి వారి సంఘం గురించి వారు చేసిన కార్యక్రమాలగురించి తెలపమన్నారు. కంచరపాలెం సంఘం, గాజువాక సంఘం, పెందుర్తి సంఘం, అగనంపూడి సంఘం, చంద్రానగర్ సంఘం, సీతమ్మధార సంఘం, అల్లిపురం సంఘం తదితర సంఘాల ప్రతినిధులు మాటాడారు. అలాగే మాటాడిన కార్యవర్గసభ్యులలో శ్రీ పి వి టి రమణారావు, శ్రీ ఉమామహేశ్వరరావు, శ్రీ సదాశివుని బాబూరావు, శ్రీమతి డబ్బీరు గాయత్రి, శ్రీ కరకవలస గౌరీప్రసాద్, శ్రీ పి యన్ మూర్తిపట్నాయక్ తమ సలహాలూ, సూచనలు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీమతి పావని, జిల్లాసంఘం మరియు సంఘాలన్నిటి అభివృద్ధికి సూచనలు చేశారు. చివరిగా పెందుర్తిసంఘం సాధారణసభ్యులు శ్రీ బి ఆర్ యమ్ పాత్రో మాటాడుతూ జిల్లాసంఘం అధ్యక్షుల వారిపై అభియోగాలుండడంవలన చాలా సంఘాల ప్రెసిడెంటు, కార్యదర్శిలకు అంగీకారంకాదని తనకి తెలిపారని వాట్సాప్ మెసెజ్ లు, ఆడియోలు వినిపించారు. పెందుర్తి సంఘం కార్యవర్గ సభ్యులు కూడా కాని ఈతని మాటలను పరిగణనలోకి తీసుకుని తదుపరి సమావేశంలో కూలంకషంగా ఆ విషయంపై చర్చించడానికి నిర్ణయించారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## గ్రంథాలయాల అభివృద్ధి కి సమావేశం

గురజాడ విజ్ఞాన్ కేంద్రం లో జె వీరయ్య గారి అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఉత్తరాంధ్ర గ్రందాలయ కో-ఆర్డినేటర్ గౌరవనీయులు డబ్బీరు గోవింద రావు, శ్రీ బలివాడ సత్యారావు ముఖ్య అతిథిలుగా, హాజరయ్యారు.

వారు గ్రంథాలయం నడిపించుటకు తగు సూచనలు సలహాలు అందించారు. పౌరులు సెల్ ఫోన్లు విడనాడి పుస్తక పటన పై శ్రద్ధ చూపాలని సూచించారు. తమ వంతు గా కొన్ని పుస్తకాలు గ్రందాలయమునకు అంద చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ దాతలు, చందా దారులు, శ్రీ గోవింద రావు గారిని శాలువాతో సమ్మానించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బి.ఏ. త్రినాథ స్వామి, వైస్ ప్రెసిడెట్ గురజాల సత్తి రాజు ఆర్.టీ.సీ, ట్రజరర్ ఏ. రామదాసు, ఎస్. అప్పారావు గారు, మరియు చందా దారులు పాల్గొన్నారు.



## వై. యస్. ఆర్. సి. పి. జాతీయ ప్రధాన కార్యదర్శి కు వినతిపత్రం

వై. యస్. ఆర్. సి. పి. జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. విజయసాయి రెడ్డి ని తే 27-10-2022 దీన విజయవాడ లో తాడేపల్లి లో గల వారి కార్యాలయం లో వారిని కలిసి మన శిష్ట కరణ కులాన్ని ఒ. బి. సి. లో చేర్చటానికి సహాయపడి నవంబరు నెలలో జరగబోయే కేంద్ర ప్రభుత్వ శీతాకాల సమావేశాల్లో మన కులాన్ని ఒ. బి. సి. లో చేర్చే అంశంపై సహాయపడి మన జాతికి న్యాయం చేయవలసినదిగా గౌరవ విజయ సాయి రెడ్డి ని వినమ్రంగా అర్థిస్తున్న ఎ. పి. రాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ కె మహంతి గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆరికతోట చంద్రమౌళి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ జయితి ఉమామహేశ్వరరావు తదితరులు.

వేరొక పార్టీ కార్యక్రమంలో శ్రీ వి. విజయసాయి రెడ్డి ని సన్మానించు చున్న ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్. యన్. కె. మహంతి.



## శిష్టకరణ ఆలయ ధర్మకర్త ల పూజలు

విజయనగరం జిల్లా, బొండపల్లి మండలం, గొల్లు పాలెం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ శ్యామలాదేవి ఆలయం లో దసరా సందర్భంగా 5-10-2022 నాడు శ్రీశ్రీశ్రీ శ్యామలాదేవి (పేరంటాలు తల్లి) కి పట్టు వస్త్రాలు, బంగారు సెతిమానం సమ్పరించి పూజలు చేస్తున్న ఆలయ అనువంశిక ధర్మ కర్తలు మన శిష్టకరణ రాజేటి వంశపు కుటుంబ సభ్యులు ఆర్. పి. గాయత్రి, ఆర్. శోభారాణి, రాజేటి శ్యామలరావు, ఆర్. వి. ఎస్. గణపతి రావు, ఆర్. గోపాలకృష్ణ మూర్తి, ఆర్. మురళీ ధరరావు కుటుంబ సభ్యులు. సంప్రదాయం పాటిస్తున్న రాజేటి కుటుంబసభ్యులకు అభినందనలు.



## బొబ్బిలి నియోజకవర్గ సంఘ సమావేశం

రాష్ట్రంలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్న శిష్టకరణం కులాన్ని ఓబీసీలో చేర్పించే వరకు స్వర్గీయ ఏవి జగన్నాధ రావు పట్నాయక్ స్పూర్తితో ఉద్యమిద్దాం అని బొబ్బిలి ప్రాంత శిష్టకరణం సంఘ అధ్యక్షులు శ్రీ వంతరం శ్రీరామమూర్తి అన్నారు ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ శిష్టకరణ సంఘ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల బంధువులు, కులంలోని యువత మహిళలు ఉద్యమానికి ముందుకు రావాలని కోరారు గత పదేళ్లుగా ఓ బి సి కోసం పోరాడుతున్నామని అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని దీనివల్ల శిష్టకరణం విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉపాధి రంగాలలో ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం ఉపాధ్యక్షుడు శ్రీ శ్రీనివాస్ పట్నాయక్ మాట్లాడుతూ పెద్దల స్పూర్తితో ఉద్యమాలను ముందుకు నడపాలని అందుకు కుల బంధువులంతా సహాయ సహకారాలు అందించాలని కోరారు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఓబీసీ ఉద్యమంలో పాల్గొనాలని సూచించారు అనంతరం సమావేశంలో నవంబర్ 13న నియోజకవర్గ స్థాయిలో కార్తీక వనభోజన మహోత్సవాలను నిర్వహించాలని సంఘ సభ్యులు తీర్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సర్వ శ్రీ నిడగంటి ప్రసాదరావు, పట్నాయక్ ప్రసాదరావు, పెదపెంకి శివప్రసాదరావు, వేణు, పక్కి రమేష్, బలివాడ కిషోర్, తిరుమల రావు, పక్కి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు



## ఛైర్పర్సన్ మీడియా సమావేశం

మౌలిక వసతులు పుష్కలంగా ఉన్న విశాఖపట్నం ప్రాంతాన్ని పరిపాలన రాజధానిగా చేయడం ద్వారా మేలు జరుగుతుందని రాష్ట్ర శిష్ట కరణం వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి అనూష శశిధర్ పట్నాయక్ అన్నారు ఆదివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మద్దతు తెలిపారు.



## టి. డి. పి శిష్టకరణ సాధికార కమిటి ప్రమాణ స్వీకారం

మాన్య శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో, కొల్లు రవీంద్ర గారి సారధ్యంలో, ఆంధ్రరాష్ట్ర శిష్టకరణ తెలుగుదేశ సాధికార కమిటీ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా విజయవాడకి విచ్చేసిన అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి రాజా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన సభ్యులు పట్నాయకుని వెంకట సత్య మధుసూదన శ్రీకాకుళం, శ్రీ బుదుమురు వెంకట చలపతి, భీమిలి, శ్రీ వీణం శ్రీనివాస్, పెడన, నందిగం కోటేశ్వరరావు, ఇచ్ఛాపురం, శ్రీ డబ్బీరు శ్రీకాంత్, నర్సీపట్నం, శ్రీ వేణు సురేష్, పితాపురం, శ్రీ కరకవలస నాగ మోహన కృష్ణారావు. నెల్లిమర్ల, శ్రీ సదాశివుని రుద్ర కోటేశ్వరరావు, పాలకొండ* మరియు పార్లమెంట్ నియోజక వర్గ కన్వీనర్లు, శ్రీ సదాశివుని వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం, శ్రీ బలివాడ సత్యారావు, విశాఖపట్నం, శ్రీ శ్రీజక్కువ. వెంకట గోపీనాథ్ పట్నాయక్ * మరియు ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగటానికి సహకరించిన రిటైర్డ్ అధికారి శ్రీ *వేణు సుబ్బారావు మరియు ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగటానికి సహకరించిన రిటైర్డ్ అధికారి శ్రీ వేణు సుబ్బారావు గారు చక్కటి ఆతిథ్యం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు. అదేవిధంగా కృష్ణా జిల్లా అధ్యక్షులు శ్రీ గుమ్మా ఉమా శంకర్ పట్నాయక్ మరియు శ్రీ B S K పట్నాయక్ ప్రధాన కార్యదర్శి వారు కమిటీ వారిని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

అంతేగాక దూర ప్రాంతాల నుండి ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతూ తుమ్మలపాలెం, బందరు, పెడన, గొల్లపాలెం, నరసాపురం, మరియు రాజమండ్రి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన బంధువులకు స్నేహితులకు సన్నిహితులకు, మీడియా ప్రతినిధులకు పేరు పేరున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన శ్రీ అక్కుమహంతి రాజా.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## విశాఖ సంఘం- కార్తీక సమారాధన

నవంబర్ 20 వ తేదీ ఆదివారం కంచరపాలెం శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక సమారాధన జరగనుంది!

వేణుగోపాలస్వామి ఆలయంచెంత విశాల మైన తోట లో. ! అద్భుత ఔషధ వృక్షాల మధ్య పచ్చని చెట్ల క్రింద పచ్చిక లో వన భోజనం

కార్యక్రమ వివరాలు:

20 నవంబర్ 2022 ఉదయం 9 గంటలకు శివాచార్యులచే హరిహరుల పూజా కార్యక్రమం

అనంతరం ఉసిరి చెట్టు క్రింద దీపారాధన

హరిహరుల ముందు అమ్మ వార్లకు కుంకుమపూజ, లలిత సహస్ర నామాలు, దీపారాధన తో గౌరీదేవిని పూజ!

10 గంటలకు అల్పాహారం

ఉదయం 11 నుండి 12 గంటల వరకూ వివిధ రంగాలలో ప్రతిభ చూపిన మన బంధువులకు పరిచయాలు, కుటుంబ పరిచయాలు

12 గంటల నుండి పిల్లలు, పెద్దలకు, మహిళలకు ఆటల పోటీలు, గెలిచే వారికీ బహుమతులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు.

1 నుండి 2 గంటలకు భోజనాలు

2 నుండి 3 వరకు వివాహ పరిచయ వేదికలు, వరుడు, వధువు పరిచయాలు

3 గంటలకు స్నాక్స్

3 నుండి సంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చూపిన మహిళలకు గౌరవాభినందనలు

ఎవరికైనా అనారోగ్య సమస్యలున్నచో అందుబాటులో వైద్యులు, వైద్యసౌకర్యంలు తో పాటు విజయా డయాగ్నోస్టిక్ వారితో ఉచిత ఆరోగ్య శిబిరం. వారి సేవలు కూడా అందుబాటులో ఉంది.

వెనుక బడిన క్యాస్ట్ (బీసీ-డి) సర్టిఫికెట్ కొరకు శిష్టకరణకులానికి చెందిన వారిని సంఘం నుంచి కుల ధృవీకరణ పత్రం తో పాటు.

మీకు కావలసిన ఇంటిపేరు పత్రం కూడా ఉచితంగా అందుబాటులో కలదు. జనగణమణ తో కార్యక్రమం ముగింపు.

గమనిక: ఈ కార్యక్రమం లో పాల్గొనే మహిళామణులకు విలువైన ఒక కిట్ బహుకరించబడును.

ఈ కార్యక్రమానికి వివిధ బ్రాంచ్ శిష్టకరణ సంఘ నాయకులు, వివిధ జిల్లాలు, రాష్ట్ర, అఖిల భారత స్థాయి నాయకులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము.

వినమ్రతతో బలివాడ హరిబాబు

విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం

## కొత్తవలస లో పూలబాణాల పండగ

బడి పిల్లలంతా ఊరంతా బాణాలతో తిరుగుతూ దసరా పద్యాలు ఆలపించుట తరతరాల సంస్కృతిలో ఒక విశిష్టమైన ఆచారమని కొత్తవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కుదమ తిరుమలరావు అన్నారు.

రాజాం పురపాలక సంఘ పరిధిలో గల కొత్తవలస గ్రామంలో నిర్వహించిన బాణాల పండగ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈసందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ దుష్టశిక్షణ కోసం ఆ దుర్గాదేవిని వేడుకొనుట ఈ పూలబాణాల సంస్కృతియని అన్నారు.

బాణాలు ఎక్కుపెట్టి అందులో గల పూలు పత్రిలను ఆ దసరామాతను అభిషేకమొనర్చుటతో బాలలంతా ఈ బాణాలపండగను ఆస్వాదిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమం రాజాం జీఎంఆర్ విఎఫ్ కమ్యూనిటీ సేవా విభాగం ఆధ్వర్యంలో జరిగింది.

తొలుత బాణాల పండగ ర్యాలీని ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు ప్రారంభించారు. ర్యాలీ పొడవునా పిల్లవాళ్ళకు చాలు పప్పు బెల్లాలు, శీఘ్రముగా పంపుడీ శ్రీమంతులారా అంటూ దసరా పద్యాలు మారుమ్రోగాయి.

కార్యక్రమం నిర్వాహకులు, సంస్థ ప్రతినిధి లావేటి రాజు మాట్లాడుతూ మంగళకరమైన జీవితాలను, గుణాత్మక విద్య, చదువులతోపాటు వినయవిధేయతలను ఆ లక్ష్మీ సరస్వతీ పార్వతీదేవి కనకదుర్గమ్మ లు అందించేందుకు ఈ బాలలే బాణాల పండగ పరమార్థమని అన్నారు.

